## కొత్త పెళ్లికూతుర్లు అత్తారింట్లో ముందుగా కుడికాలు ఎందుకు పెడతారో తెలుసా?



మామూలుగా పెళ్లి అయిన తర్వాత నూతన వధువు వరులు పుట్టింటికి లేదా మెట్టినింటికి వెళ్లినప్పుడు కొత్తకోడలిని కుడికాలు లోపలికి పెట్టి రమ్మని చెబుతూ ఉంటారు. అయితే కొత్తగా పెళ్లి అయిన నూతన వధువు పెళ్లి బట్టలతో కుడి కాలు పెట్టి గుమ్మం లోపలికి రావాలి అనే సంప్రదాయం ఎప్పటినుంచో ఉంది. అయితే ఇలా ఎందుకు చేస్తారు, కానీ దీనివెనక ఉన్న రహస్యం, ఆంతర్యం మాత్రం కొద్ది మందికే మాత్రమే తెలుసు. ఎడమ కాలు పెడితే అశుభాలు జరుగుతాయని చాలామంది నమ్ముతారు. దీనికి రామాయణంలోని సన్నివేశంతో ముడిపడి ఉంది. సీతను వెతుకుతూ లంకకు చేరుకున్న హనుమంతుడు, కావాలని తన ఎడమకాలును మొదట ఆ నేలమీద పెడతాడు. కుడిపాదం పెడితే రావణాసురుడికి సకల శుభాలు కలుగుతాయనీ, తాను వైరానికే సిద్ధపడి వచ్చాను కాబట్టి ఎడమ పాదం పెట్టడమే మంచిదనీ భావించి అలా చేస్తాడు. గొడవ పెట్టుకోవాలని వచ్చేవాళ్లు ఎడమ పాదమే ముందుగా మోపుతారని ఈ సన్నివేశం వివరిస్తోంది. శుభం జరగాలని కోరుకునేవారు ఎవరైనా కూడా కుడి పాదమే మోపాలని తెలుపుతుంది. ఎడమ పాదం ముందుగా ఇంట్లోకి పెడితే అక్కడ ఎప్పుడూ గొడవలు సమస్యలతో కాపురంలో కలహాలు ఎక్కువగా ఉంటాయని ఒక నమ్మకం ఉంది. అలాగే కుడికాలు ముందు పెడితే సకల శుభాలు కలుగుతాయని భావిస్తూ వరుడుతో కలిసి నూతన వధువు తన అత్తగారింట్లోకి ముందుగా కుడికాలు పెడుతూ గృహ ప్రవేశం చేసే ఆచారం తరతరాలుగా వస్తోంది. కేవలం అత్త వారింటికి కోడలు వచ్చే విషయంలోనే కాదు ఎవరి బాగు కోరతామో వారి ఇంట్లో కుడిపాదం ముందుగా పెట్టాలని పండితులు సూచిస్తున్నారు.
విశ్వంలోని

గ్రహాలకు
మనిషి శరీరంలోని భాగాలకు సంబంధం ఉందని శాస్త్రం చెబుతోంది. శిరస్సుకు సూర్యుడు, ముఖానికి చంద్రుడు కంఠానికి కుజుడు, శరీరంలోని ఎడమ భాగానికి బుధుడు, కుడి భాగానికి బృహస్పతి, హృదయానికి శుక్రుడు, మోకాళ్లకు శని, పాదాలకు రాహుకేతువులు ప్రాధాన్యం వహిస్తారు. శరీరంలో కుడి భాగానికి ప్రాధాన్యత వహించే బృహస్పతి సర్వ శుభకారకుడు అని చెబుతారు. అందుకే. తొలిసారి అత్తగారింటికి వచ్చే కొత్త కోడలు కుడికాలు గుమ్మంలో పెట్టి ఇంట్లోకి అడుగుపెట్టడం మంచిదని శాస్త్రం చెబుతోంది.

# గోమాతను ఎలా పూజిస్తే సంతానం కలుగుతుందో తెలుసా?



భారతదేశంలో హిందువులు ఆవును గోమాతగా భావించి పూజలు కూడా చేస్తూ ఉంటారు. సకల దేవతలు గోమాతలో కొలువై ఉంటారని చాలామంది విశ్వసిస్తూ ఉంటారు. అలాగే గోవు యొక్క మూత్రం పాలు , పేడ ఇవన్నీ కూడా పవిత్రమైనదిగా భావిస్తూ ఉంటారు.గోమాతను పూజించడం వలన సకల దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుందని అంటారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు తరువాత కన్నతల్లి తరువాత గో మాత అని పిలిపించుకునే ఏకైన జీవి ఒక్క ఆవు మాత్రమే. అలాంటి గోమాత విషయంలో తెలిసి తెలియకుండా కూడా కొన్ని రకాల తప్పులు చేయకూడదని చెబుతూ ఉంటారు. అయితే ఆవుకి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యం సమర్పిస్తే 33 కోట్ల మంది దేవతలకు నైవేద్యం సమర్పించినట్లే అని పూజ చేసినట్లే అని చెబుతున్నారు. అలాంటి గోవుకి అన్నంపెట్టే అవకాశం కలగడమే గొప్ప విషయంగా భావించాలి. గోవునకు ఆహారం సమర్పించినట్లైతే 33కోట్ల మంది దేవతలకు నైవేద్యం సమర్పించినట్లే. వివాహమైన తరువాత వివాహమైన తరువాత ఏ జంట అయినా తమకి కలగనున్న సంతానం గురించే కలలు కంటారు. సంతానం కలిగే విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరిగినా కలత చెందుతారు. భగవంతుడి అనుగ్రహాన్ని ఆశిస్తూ అనేక పూజలు భగవంతుడి అనుగ్రహాన్ని ఆశిస్తూ అనేక పూజలు వ్రతాలు చేస్తుంటారు. తమ కోరికను నెరవేర్చమంటూ గుళ్లూ గోపురాలు తిరుగుతుంటారు. ఇలా సంతానం కోసం తపించేవాళ్లు ప్రతి రోజు తాము భోజనం చేసే సమయంలో కొంత భాగాన్ని గోవుకి పెట్టాలట. గోమాతకు అన్నం పెట్టడం వలన సంతాన భాగ్యం కలుగుతుందని నిపుణులు అంటున్నారు. ఆవు కంఠంలో ఇంద్రుడు ఉంటాడని, ఆవు కంఠంలో ఇంద్రుడు ఉంటాడని, అందువల్ల దాన్ని పూజిస్తే ఇంద్రియ పాఠవాలు, సంతానం కలుగుతుందట. ఈ విధంగా చేయడం వలన వాళ్ల కోరిక అనతికాలంలోనే తీరుతుందని పండితులు చెబుతున్నారు. కాబట్టి గోమాతను పూజించడంతోపాటుగా గోమాతకు నైవేద్యాన్ని సమర్పించడం వల్ల తప్పకుండా సంతానం కలుగుతుందని చెబుతున్నారు.

# పొరపాటున టీతో పాటు వీటిని అస్సలు తినకండి!



భారతదేశంలో భారతీయులు ఎక్కువ శాతం మంది తాగే పానీయాలలో టీ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. చిన్న పెద్ద అని వయసుతో తీయడా లేకుండా ప్రతి ఒక్కరూ టీ కాఫీలు తాగుతూ ఉంటారు. కొందరు రోజుకి కనీసం నాలుగైదు సార్లు తాగితే మరి కొందరు రోజులో కనీసం ఒక్కసారైనా తాగనిదే రోజు కూడా గడవదని అంటూ ఉంటారు. అయితే టీ తాగడం మంచిదే కానీ చాలామందికి టీ తో పాటుగా కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు. కానీ అలా అస్సలు చేయకూడదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణు. మరి టీతో పాటు కలిపి వేటిని తినకూడదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చాలామంది టీ తో పాటుగా పకోడీ మిక్చర్ సమోసా వంటివి తింటూ ఉంటారు. శనగపిండితో తయారుచేసిన వాటిని తింటూ ఉంటారు. కానీ ఇలా అసలు తినకూడదట. ఇలా శనగపిండితో చేసిన ఆహార పదార్థాలు తింటే అవి జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలను కలిగిస్తాయట. అదే సమయంలో పోషకాలను గ్రహించే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి, టీ తాగేటప్పుడు ఈ చిరుతిండికి దూరంగా ఉండటం మంచిది అని చెబుతున్నారు. అలాగే చాలామంది టీతో పాటుగా కూల్ గా ఉన్న పదార్థాలు తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. కానీ ఇలా అసలు చేయకూడదట. ఇలా చల్లవి వేడివి వెంట వెంటనే తీసుకోవడం వల్ల వ్యవస్థ బలహీన పడుతుందట. ఈ విధంగా చేస్తే మీకు వాంతులు, వికారం అనిపించవచ్చట. అందుకే టీ వంటి హాట్ డ్రింక్ తాగిన తర్వాత కనీసం 30 నిమిషాల పాటు చల్లని ఆహారం తినకూడదని సూచిస్తున్నారు. పసుపుతో చేసిన ఆహారాలు పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ తినే సుగంధ ద్రవ్యాలలో ఇది చాలా ముఖ్యమైనది అని కూడా అంటారు. అయితే, ఇది టీతో దూరంగా ఉండవలసిన పదార్థం అని మీకు తెలుసా? అవును, పసుపు ఉన్న ఆహారాలు గ్యాస్, మలబద్ధకానికి కారణమవుతాయట. అందువల్ల, టీ తాగిన తర్వాత పసుపు ఆహారాలకు దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు. ఒక కప్పు వేడి టీతో గింజలు, ధాన్యాలు, ఆకు కూరలు వంటి ఐరన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు.

# సంపద అదృష్టం పెరగాలంటే ఆదివారం ఈ పనులు చేయాల్సిందే!



జ్యోతిష్య శాస్త్ర ప్రకారం వారంలో ఆదివారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈరోజు సూర్య భగవానుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఉంటారు. సూర్యుడు జాతకంలో శక్తివంతమైన స్థానంలో ఉంటే జీవితంలో కీర్తి సంపద ఆనందం లభిస్తాయి అని చెబుతూ ఉంటారు. అంతేకాకుండా సూర్యుడు శక్తివంతమైన స్థానంలో ఉంటే అనుకున్న పనులు కూడా అనుకున్నట్టుగా జరుగుతాయట. అయితే ఆ సూర్యభగవానుడు అనుగ్రహం కలగాలంటే ఆదివారం రోజు కొన్ని రకాల పనులు చేయాలని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. సూర్య భగవానుడికి ఎరుపు రంగు అంటే చాలా ఇష్టం. కాబట్టి ఆదివారం రోజు మీ అదృష్టం పెరగడం కోసం ఎరుపు రంగు దుస్తులను ధరించాలని చెబుతున్నారు. ముఖ్యంగా ఆదివారం నాడు మీరు ఏ పనిమీదైన బయటకు వెళుతుంటే నుదిటికి ఖచ్చితంగా గంధపు తిలకాన్ని పెట్టుకోవాలని చెబుతున్నారు. ఇది మీ పనిలో విజయాన్ని పొందడానికి సహాయపడుతుందట. ఆదివారం నాడు అవసరమైన వారికి మీరు బియ్యం, పాలు, బెల్లం, బట్టలను దానం చేయవచ్చట. వీటిని దానం చేయడం వల్ల సూర్యభగవానుడి అనుగ్రహాన్ని పొందుతారని జ్యోతిష్యులు చెబుతున్నారు. అంతేకాదు మీరు చేపట్టిన పనులన్నీ కూడా సక్రమంగా పూర్తవుతాయట.
తప్పకుండా విజయం సాధిస్తారని చెబుతున్నారు. అలాగే మీ సంపద పెరుగుతుంది. ఇంట్లో ఆనందం వెల్లి విరుస్తుందని చెబుతున్నారు. ఆదివారం రోజున సూర్యభగవానుడికి అర్ఘ్యం ను సమర్పించాలని జ్యోతిష్యులు చెబుతున్నారు. అయితే మీరు అర్ఘ్యం చేసేటప్పుడు ఓం సూర్యాయ నమ:, ఓం వాసుదేవాయ నమ: ఓం ఆదిత్య నమం: అనే మంత్రాలను పఠించాలని చెబుతున్నారు. ఆదివారం రోజున కొన్ని మంత్రాలను పఠిస్తే అంతా మంచే జరుగుతుందని నమ్మకం. గాయత్రి మంత్రాన్ని పఠిస్తే సూర్యభగవానుడి ఆశీస్సులు కూడా పొందుతారని చెబుతున్నారు. ఆదివారం ఈ మంత్రాన్ని పఠిస్తే మీ మానసిక ఆరోగ్యం బాగుటుందట. మీ ఆనందం రెట్టింపు అవుతుందని, అలాగే చేసే ప్రతి పనిలో

## శంఖాన్ని ఆ దిశలో పెట్టి పూజిస్తే ఏమవుతుందో తెలుసా?



హిందువులు చాలామంది ఇంట్లో పూజ గదిలో శంఖాన్ని పెట్టుకుని పూజిస్తూ ఉంటారు. పూజ ప్రారంభంలో అలాగే పూజ అయిపోయిన తర్వాత ఈ శంఖాన్ని ఊదుతూ ఉంటారు. ఇంట్లో శంఖాన్ని పూజించడం వలన ఎన్నో సానుకూల ఫలితాలు ఉంటాయి. అంతేకాదు శ్రేయస్సు లభిస్తుంది. శంఖం పూజ వల్ల ఇంట్లో ధన ప్రవాహం పెరుగుతుందట. ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయాన్ని వస్తే.. శంఖాన్ని ఇంటికి తూర్పు దిశలో ఉంచి పూజించాలి. పూజ గదిలో శంఖాన్ని ఉంచడం అత్యుత్తమైనదట. వాస్తు ప్రకారం పూజ గది ఈశాన్య మూలలో ఉండాలి. ఇది కాకుండా శంఖాన్ని వాయువ్య దిశలో కూడా ఉంచి పూజించవచ్చట. శంఖాన్ని ఈ దిశలలో మాత్రమే ఉంచడం వల్ల లక్ష్మీదేవి మీపై అపార కరుణ, కటాక్షాలను చూపిస్తుందని పండితులు చెబుతున్నారు. అలాగే శంఖాన్ని ఉంచే స్థలం ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పొరపాటున కూడా నేలపై అస్సలు పెట్టకూడదు. శుభ్రమైన ఎరుపు లేదా పసుపు రంగు బట్టలు తీసుకుని వాటిపై శంఖాన్ని పెట్టి పూజించడం మంచిది. పూజా అనంతరం శంఖంపై దుమ్ము ధూళి చేరకుండా ఎరుపు లేదా పసుపు వస్త్రంతో కప్పడం శ్రేయస్కరం. అలాగే మీరు ఇంట్లో శంఖాన్ని ఊదినట్లయితే, శంఖాన్ని ఊదిన తర్వాత శుభ్రంగా స్వచ్ఛంగా ఉంచాలి. శంఖం ఊదిన తర్వాత ఒక గిన్నెలో నీరు, గంగాజలం తీసుకుని అందులో శంఖాన్ని వేసి ఎండబెట్టి ఆలయంలో ఉంచాలి. శంఖాన్ని ఎప్పుడూ పైకి చూసేలా ఉంచి పూజించాలి. దీని కారణంగా, శంఖం నుండి వెలువడే సానుకూల శక్తి ఇంటి మొత్తం వ్యాపిస్తుంది. శంఖాన్ని శ్రీమహా విష్ణువు, లక్ష్మి దేవి దగ్గర ఉంచినట్లయితే, దాని నుండి లభించే సానుకూల ప్రభావం మరింత పెరుగుతుందని పండితులు చెబుతున్నారు. ఇంట్లో ఐశ్వర్యం కలగాలంటే పూజ అనంతరం శంఖంలో గంగాజలాన్ని నింపి ఇంటింటా చల్లాలట. ఈ విధంగా ఇంట్లో శంఖాన్ని పూజించడం వల్ల ధన ప్రవాహం పెరుగుతుందట. అలాగే ఆర్థికపరమైన ఇబ్బందులు తొలిగిపోతాయని చెబుతున్నారు. అయితే ఎలాంటి కారణం లేకుండా శంఖాన్ని ఊదకూడదట. శంఖం ఊదడం ప్రాక్టీస్ చేయాలనుకున్నపుడు, పూజకు ముందు, తర్వాత మాత్రమే శంఖం ఊదడం ఆచరించాలి. పూజ లేకుండా శంఖాన్ని ఊదడం వల్ల లక్ష్మీదేవికి శాపానికి గురి కావాల్సి వస్తుందట.

